తలుపులు ఓరగ తెఱచితిని
తలవాకిట పూవులు పఱచితిని కృష్ణా
నిను గన తలచీ అన్నీ మఱచీ
ఇది నీ విడిదని నిలచితిని

౧. ఎన్నాళ్లైనా తలుపు మూయను
ఎన్నేళ్లైనా పిలిపు మానను
నిను చూసేదాకా కనురెప్ప వాల్చను
గడపై నిలిచి కదలకుందును

౨. పాలు వెన్నలు విరిగె పూలదండలు తురిగె
ధూప దీపములణగె ధూళిపొరలె చెలగె
మాయనిదొకటే తీయని నిరీక్షణ
ప్రతి క్షణ మాగదు ఈ ప్రాణ ప్రతీక్షణ కృష్ణా

౩. కనుకొనకులనుండి పెను రేయిపవలును
జారిపోయెను స్వామి జాలిపూనవదేమి
నిను స్మరియించుచు నీకై వేచెదను
ఆపై పదముల పైబడి కడతేరెదను